**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 04.05.2025** **సమయం:18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. **రాష్ట్ర** ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రేపటి నుంచి 28 జిల్లాలోని 28 మండల్లాలో అమలు చేస్తుందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.
2. నిర్ధిష్ట కాలపరిమితి లోగా ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.
3. ఆయుధాలు విడనాడనిదే మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.
4. తెలంగాణలో రేపు పలు జాతీయ రహదారులు, వంతెనలను కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభోత్సవాలు చేస్తారు.

……………………………………

**PONGULETI :**

తెలంగాణలో దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా, రాష్ట్ర ప్రభుత్వం రేపటి నుండి 28 జిల్లాల్లోని 28 మండలాల్లో భూ భారతి చట్టాన్ని అమలు చేయనున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. రైతుల హక్కులను పరిరక్షించడం, భూ పరిపాలనను క్రమబద్ధీకరించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ చట్టం, గత నెలలో నాలుగు మండలాల్లో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్ తర్వాత దశలవారీగా అమలులోకి వస్తోంది. చట్టం గురించి అవగాహన కల్పించడానికి, పౌరుల నుండి భూ సంబంధిత దరఖాస్తులను స్వీకరించి,

పరిష్కరించడానికి గుర్తించిన మండలాల్లో రేపటి నుండి మే 20 వరకు రెవెన్యూ సమావేశాలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు ఈ సమావేశాలలో చురుకుగా పాల్గొనాలని, రైతులకు సులభంగా అర్ధమయ్యే భాషలో తెలియ చేయాలని, అలాగే వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆయన చెప్పారు.

Desk

**BANDI SANJAY:**

ఆయుధాలు విడనాడనిదే మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర హోమ్ వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్లో ఈ రోజు విలేకరులతో మాట్లాడుతూ ఆయన తుపాకులు పట్టుకుని అమాయక ప్రజలను హతమార్చే వారితో చర్చల ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. వామపక్ష తీవ్రవాదులు పోలీస్ ఇన్ఫార్మర్లన్న నెపంతో అనేకమంది అమాయక గిరిజనులను హతమార్చారని ఆయన చెప్పారు. పాస్పోర్టు లేని విదేశీయులను గుర్తించి స్వదేశానికి తిరిగి పంపుతున్నామని కూడా ఆయన తెలియజేశారు.

PTC/KR

**EC- APP**

ఎన్నికలకు సంబంధించిన భాగస్వాములు అందరికీ పనికి వచ్చే విధంగా ఒకే యాప్ ను ఎన్నికల కమిషన్ త్వరలో ప్రారంభించనుంది వన్ స్టాప్ వేదిక అయిన ఈసీఐ నెట్ ద్వారా ప్రస్తుతం ఎన్నికల కమిషన్ వాడుతున్న మొబైల్, వెబ్ యాప్ లలో 40కి పైగా ఒకే వేదిక పైకి వస్తాయని తెలిపింది.

Nsd

**CS-METRO**

హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో రైల్ కారిడార్ ను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఈరోజు హైదరాబాద్ ఎయిర్పోర్ట్ మెట్రో ఎండి ఎన్వీ ఎస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. మెట్రో రైలు మార్గంలో రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. పనుల ప్రగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ గత దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురి అయిన ప్రాంతంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నామని చెప్పారు. ఎం జి బి ఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట

వరకు 7.5 కిలోమీటర్ల మెట్రో కారిడార్ వెంబడి కొన్ని  భవనాల కూల్చివేత గురించి మెట్రో ఎండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి తెలియజేశారు. వివిధ సవాళ్లను ఎదుర్కొంటూనే విస్తరణ లో ప్రగతి సాధిస్తున్నందుకు రామకృష్ణారావు మెట్రో ఎండిని ఇతర అధికారులను ప్రశంసించారు. కూల్చివేతలు సురక్షితంగా జరిగేలా చూడాలని ఎటువంటి ఇబ్బంది అవాంఛనీయ సంఘటనలు లేకుండా శిథిలాల తొలగింపు చేపట్టాలని కూడా ఆయన ఆదేశించారు.

Msl

**Uttam:**

SLBC ప్రాజెక్టును కాలపరిమితి లోగా పూర్తి చేస్తామని ఆగిపోయిన కందమళ్ళ ప్రాజెక్టు పనులను పున: ప్రారంభిమస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ రోజు మిర్యాలగూడలో నల్లగొండ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు నే దృష్టి పెట్టిందని, దక్షిణ తెలంగాణ ను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. SLBC దేవాదుల ప్రాజెక్టులు పూర్తి కాకపోవడాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఈ ఏడాది బడ్జెట్ లో ఇందుకొరకు 23 వేల కోట్ల రూపాయలను కేటాయించిదని తెలిపారు.

Sound Byte……………

Desk

**HARISH RAO :**

విద్యార్థుల పీజు రీయింబర్స్ మెంట్ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని మాజీ మంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హారీష్ రావు విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కాలేజీలకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ కింద 800 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులే ప్రభుత్వాన్ని వేడుకోవల్సిన పరిస్థితిని ఆక్షేపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న పీజు రీయింబర్స్ మెంట్ హారీష్ రావు డిమాండ్ చేశారు.

Desk

**RTC:**

ఆర్టీసీ ఉద్యోగులతో చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రేపు లేదా ఎల్లుండి నుంచి హైదరాబాద్‌లో తనతో చర్చలకు రావాలని ఆయన వారిని ఆహ్వానించారు. గత పదేళ్లుగా ఆర్టీసీ బలహీనంగా మారిందని, ఇప్పుడే ఆర్థికంగా కోలుకోవడం ప్రారంభించిందని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితిలో సంక్షోభం సృష్టించవద్దని ఆయన ఉద్యోగులను కోరారు. ఈ నెల 7 నుంచి తమ డిమాండ్లపై సమ్మె చేస్తామని ఆర్టీసీ ఉద్యోగులు ఇప్పటికే నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే.

PTC/SDP

**Tourism:**

పర్యాటక రంగానికి ఊతమిచ్చే విధంగా తెలంగాణ ప్రభుత్వం తొలి పర్యాటక విధానాన్ని ఆవిష్కరించింది. 15 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా నిలబెట్టడానికి ఈ విధానం దోహదపడుతుంది. ఆతిథ్యం, హస్తకళలు, మౌళిక వసతుల వంటి రంగాలలో పెట్టుబడుల అనుకూలతను కల్పించి, వృద్ధి చేసి, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ నూతన విధానాన్ని రూపొందించారు. 2024లో ఒక లక్ష55 వేల 113 మంది అంతర్జాతీయ పర్యాటకులు రాష్ట్రానికి వచ్చారని, మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా ఈ ఏడాది సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నదని ప్రభుత్వం భావిస్తోంది.

Desk

**JUDGE :**

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని ఈరోజు మరణించారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె మరణం పట్ల పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది సంతాపం తెలిపారు. రేపు మధ్యాహ్నం మహాప్రస్థానంలో ఆమె భౌతికకాయానికి అంత్యక్రియలు జరుగుతాయి.

డెస్క్

**తుమ్మల:**

రాష్ట్రంలో ప్రొఫెసర్ జై శంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తల సౌజన్యంతో రైతు ముంగిట్లో – శాస్త్రవేత్తలు కార్యక్రమం రేపటి నుంచి ప్రారంభమవుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు. సేద్యానికి సంబంధించిన వివిధ అంశాల పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రేపటి నుంచి జూన్ 13వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1200 గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తారు. సుమారు 200 శాస్త్రవేత్తల బృందాలు ఎంపిక చేసిన గ్రామాల్లో పని దినాల్లో పర్యటించి రైతు వేదికలు లేదా ఇతర వేదికల ద్వారా రైతులతో సంభాషిస్తారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.

MSL

**GADKARI :**

రాష్ట్రంలో దాదాపు 6 వేల 280 కోట్ల రూపాయల వ్యయంతో 285 కిలోమీటర్ల పొడవున నిర్మించిన జాతీయ రహదారులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రేపు ప్రారంభిస్తారు. రేపు ఉదయం ఆసిఫాబాద్ జిల్లా లోని కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద నాలుగు వరసల జాతీయ రహదారి - 363 ను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు. సాయంత్రం హైదరాబాద్లో అంబర్ పేట, BHEL వంతెన లను నితిన్ గడ్కరీ ప్రారంభించి అంబర్ పేట్ లో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు 300 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆరు వరుసల రహదారిని కూడా ప్రారంభిస్తారు.

MSL

**వాతావరణం**

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో జూన్ వరకు వడగాల్పుల తీవ్రత ఉంటుందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. కాగా రాష్ట్రంలో పలుచోట్ల ఈ రోజు వర్షాలు కురుస్తున్నాయి.

డెస్క్